సాక్షి
విశాఖపట్నం
బుధవారం । 24 । జనవరి । 2024



న్యూస్‌రీల్

1,822 మందికి వైద్య సేవలు



వైద్య శిబిరంలో సూచనలిస్తున్న డీఎంహెచ్‌వో జగదీశ్వరరావు

మహారాణిపేట: జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడతలో భాగంగా మంగళవారం భీమిలి మండలం పెదనాగమయ్యపాలెం, పద్మనాభం మండలం రెడ్డిపల్లి, ఆనందపురం మండలం వేములవలస గ్రామాల్లో వైద్య శిబిరాలు జరిగాయి. ఈ శిబిరాలను డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు సందర్శించి.. వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ఈ శిబిరాల్లో మొత్తం 1,822 మందికి వైద్య సేవలందించి.. అవసరమైన వారికి మందులు అందించారు. నగర పరిధిలోని ముత్యాలమాంబ కాలనీ, చిన ముషిడివాడ, కణితి, దేవాడ, శివనగర్, భవానీ గార్డెన్స్, నరసింహనగర్, ప్రసాద్‌గార్డెన్స్, దొండపర్తి, విద్యానగర్, దండుబజార్(రెండు చోట్ల)లో బుధవారం వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు డీఎంహెచ్‌వో వెల్లడించారు.

విశాఖ నుంచి బ్యాంకాక్‌కు విమాన సర్వీస్

ఏప్రిల్ 16 నుంచి ప్రారంభం



గోపాలపట్నం: విమాన ప్రయాణికులకు శుభవార్త. విశాఖ నుంచి బ్యాంకాక్‌కు నేరుగా విమాన సర్వీస్ ప్రారంభం కానుంది. ఏప్రిల్ 16 నుంచి మంగళ, గురు, శనివారాల్లో ఈ సర్వీసులు ప్రారంభిస్తున్నట్లు ఎయిర్ ఏసియా ప్రకటించింది. బ్యాంకాక్‌లో రాత్రి 10.05 గంటలకు ఈ విమానం బయలుదేరి 11.20 గంటలకు విశాఖ చేరుకుంటుంది. విశాఖలో 11.50 గంటలకు బయలుదేరి.. తెల్లవారుజాము 4.15గంటలకు(భారత కాలమానం ప్రకారం) బ్యాంకాక్ వెళ్తుంది. విశాఖ నుంచి బ్యాంకాక్‌కు నేరుగా వెళ్లే వారికి ఈ విమాన సర్వీసు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. ఇప్పటివరకు విశాఖ నుంచి సింగపూర్‌కి మాత్రమే విదేశీ విమాన సర్వీసు అందుబాటులో ఉంది. బ్యాంకాక్ సర్వీసు మొదలైతే.. ఈ జాబితాలో మరో విదేశీ విమాన సర్వీస్ చేరుతుంది.

ఎస్‌బీఎం విభాగంలో రికార్డు ఉత్పత్తి



ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ స్పెషల్ బార్ మిల్ (ఎస్‌బీఎం) విభాగంలో బుధవారం రాత్రి షిఫ్ట్‌లో 815 టన్నుల రికార్డు ఉత్పత్తి జరిగింది. ఇంతకు ముందు 2023 నవంబర్ 27న నైట్ షిఫ్ట్‌లో అత్యధికంగా 791 టన్నులు అత్యధిక ఉత్పత్తి జరగ్గా ఇప్పుడు అంత కంటే ఎక్కువగా ఉత్పత్తి చేసి రికార్డు నమోదు చేసింది.

రూ.51.72 లక్షలకు పాదరక్షలు భద్రపరిచే వేలం

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో వ్యాపారాల నిమిత్తం లీజు హక్కులు ఇచ్చేందుకు మంగళవారం బహిరంగ వేలం నిర్వహించారు. సింహగిరిపై భక్తుల పాదరక్షలు భద్రపరిచేందుకు నిర్వహించిన వేలంపాట సంవత్సరం కాల పరిమితికిగాను 51,72,116 హెచ్చుమొత్తానికి వెళ్లింది. అలాగే కొండదిగువ శ్రీదేవి కాంప్లెక్స్‌లోని షాపు నెంబర్ ఒకటి నెలకు రూ.11,900, ఏడో నెంబర్ షాపు రూ.11,601, 11వ నెంబర్ షాపు రూ.11,900, 12వ నెంబర్ షాపు రూ.11,300, 13, 14 షాపులు రూ.11 వేలు చొప్పున అద్దెకు హెచ్చుపాటలు పాడారు. దేవస్థానం ఈవో శ్రీనివాసమూర్తి, ఏఈవోలు పాలూరి నరసింగరావు, రమణమూర్తి, సిబ్బంది దొంతల రమణ, దేవదాయశాఖ ఉద్యోగి నీలిమ వేలంపాటలు నిర్వహించారు.

నేడు జాబ్‌మేళా

మురళీనగర్: యువతకు ఉద్యోగ కల్పనకు ఇండస్ట్రియల్ కస్టమైజ్డ్ స్కిల్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్‌లో భాగంగా రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దువ్వాడలోని సినర్జీస్ క్యాస్టింగ్ లిమిటెడ్ కంపెనీ బుధవారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలోని నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి సాయికృష్ణ చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిప్లమా మెకానికల్, ఎలక్ట్రికల్, మెట్రాలజీ, ఐటీఐ, బీటెక్ లేదా ఎంటెక్‌లో మెకానికల్, ఎలక్ట్రికల్, మెట్రాలజీ కోర్సులు పూర్తి చేసిన వారు ఈ ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చన్నారు. ఆసక్తి కలిగిన యువతీ యువకులు సినర్జీస్ క్యాస్టింగ్స్ లిమిటెడ్ కంపెనీ కార్యాలయానికి నేరుగా 9 గంటలకు హాజరుకావాలన్నారు. ఎంపికైన వారికి వారి అర్హతను ఆధారంగా రూ.12,000 నుంచి రూ.20,000ల వరకు వేతనం చెల్లిస్తారని చెప్పారు. మరిన్ని వివరాలకు 9292553352 నెంబరులో సంప్రదించవచ్చన్నారు.

భద్రత.. భరోసా

- ప్రమాదాల నివారణకు ఈపీడీసీఎల్ ప్రయత్నాలు
- 2018 నుంచి 2023 వరకూ 931 విద్యుత్ ప్రమాదాలు
- ప్రమాద బాధితులకు రూ.27.11 కోట్ల పరిహారం చెల్లింపు
- ప్రమాదంలో మృతి చెందిన 475 మంది కుటుంబాలకు రూ.24.13 కోట్లు
- పరిహారం చెల్లింపులో ప్రథమ స్థానంలో ఈపీడీసీఎల్



జెండా ఊపి అవగాహన రథం ప్రారంభిస్తున్న ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్

సాక్షి, విశాఖపట్నం : విద్యుత్ ప్రమాద బాధితులకు పరిహారం చెల్లింపులో ఏపీఈపీడీసీఎల్ ముందు వరుసలో నిలుస్తోంది. ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి(ఏపీఈఆర్సీ) నిర్దేశించిన సూచనల మేరకు సకాలంలో పరిహారం చెల్లిస్తోంది. ప్రమాద కారణాలను త్వరితగతిన విచారించి మరణించిన, వైకల్యానికి గురైన మూగజీవాలు, మనుషులకు అండగా ఉంటోంది. గత ఐదేళ్లలో ఈపీడీసీఎల్ పరిధిలో ఉన్న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమండ్రి, ఏలూరు సర్కిళ్లలో 931 మంది మనుషులు, జంతువులు విద్యుదాఘాతానికి గురవ్వగా.. వీరికి రూ.27.11 కోట్ల మేర పరిహారాన్ని అందించింది.

డిస్కమ్‌లదే బాధ్యత

విద్యుత్ ప్రమాద బాధితులకు పరిహారం చెల్లింపులో అనుసరిస్తున్న నిబంధనల విషయంలో వివిధ వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని కొత్త నిబంధనలను నిర్దేశిస్తూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు నియంత్రణ మండలి చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీఈఆర్సీ రెగ్యులేషన్స్ ప్రకారం విద్యుత్ ప్రమాదం ఎలా జరిగినా.. బాధ్యులెవరైనా సంబంధిత విద్యుత్ సంస్థలే పరిహారం చెల్లించాలని స్పష్టం చేశారు. వినియోగదారుల నివాస సముదాయాల్లోనూ, విద్యుత్ వినియోగించే ప్రతిచోటా ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ కచ్చితంగా తనిఖీలు చేయాల్సిందేనని ఆదేశాలు జారీ చేశారు.

2018 నుంచి 2023 వరకు జరిగిన విద్యుత్ ప్రమాదాలు	931
అందించిన పరిహారం	రూ.27.11 కోట్లు
విద్యుత్ ప్రమాదానికి గురైన మనుషులు	475 మంది
వారికి అందించిన పరిహారం	రూ.24.13 కోట్లు
విద్యుత్ ప్రమాదాల బారిన పడిన జంతువులు	456
వాటికి అందించిన పరిహారం	రూ.2.98 కోట్లు
విద్యుత్ ప్రమాద సమయాల్లో సంప్రదించాల్సిన ఈపీడీసీఎల్ టోల్‌ఫ్రీ నం	1912

ప్రజలకు అవగాహన

విద్యుత్ ప్రమాదాలు జరగకుండా వినియోగదారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు ఈపీడీసీఎల్ కొత్తగా ప్రయత్నిస్తోంది. గృహ వినియోగదారులు, పారిశ్రామిక వినియోగదారులకు భద్రత ప్రమాణాలు ఎలా పాటించాలన్న అంశాలు గుర్తుండిపోయేలా ప్రత్యేక వాహనాన్ని రూపొందించింది. విద్యుత్ భద్రత అవగాహన రథాన్ని ప్రారంభించింది. ఇందుకోసం ప్రత్యేక బృందాల్ని ఏర్పాటుచేసి వినియోగదారుల్లో అవగాహన కల్పిస్తోంది.

జాగ్రత్తలతోనే ప్రమాదాలు దూరం



ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపడుతున్నాం. ప్రమాదవశాత్తూ విద్యుదాఘాతానికి గురైన కుటుంబాల్ని ఆదుకుంటున్నాం. వినియోగదారులు చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే ఎంతో మేలు. విద్యుత్ వైర్లు, స్విచ్‌లు, హోల్డర్లు, పరికరాలను ఐఎస్ఐ గుర్తింపు ఉన్న వాటిని ఉపయోగించాలి. ఇంట్లో స్విచ్ బోర్డులను తగినంత ఎత్తులో అమర్చాలి. ప్రతీ ఇంటి విద్యుత్ సర్వీసుకు, ఇంట్లో ఉపయోగించే పరికరాలకు తప్పనిసరిగా ఎర్తింగ్ ఏర్పాటు చేయాలి. విద్యుత్ సర్వీసు కోసం తగు కెపాసిటీ ఉన్న వైరు వాడాలి. వ్యవసాయ వినియోగదారులు కొబ్బరి, పామాయిల్ తోటలలో కొమ్మలు తొలగించే టప్పుడు విద్యుత్ శాఖ సిబ్బందికి కచ్చితంగా సమాచారం ఇవ్వాలి. పారిశ్రామిక, వాణిజ్య వినియోగదారులు భద్రతా నియమాలు పాటించాలి.

– పృథ్వీతేజ్ ఇమ్మడి, ఏపీఈపీడీసీఎల్ సీఎండీ

ఆర్టీసీకి హ్యాపీ సంక్రాంతి!

- రూ.కోటిన్నరకు పైగా రాబడి
- గతేడాదికంటే రూ.12 లక్షల అధిక ఆదాయం
- ఈనెల 28 వరకు అదనపు బస్సులు



ద్వారకా బస్‌స్టేషన్‌లో సంక్రాంతికి ప్రయాణికుల రద్దీ

సాక్షి, విశాఖపట్నం: ఆర్టీసీకి సంక్రాంతి సంతోషాన్నిచ్చింది. ఈ ఏడాది ఊహించిన దానికంటే అధిక ఆదాయాన్ని ఆర్జించింది. ఈనెల ఎనిమిదో తేదీ నుంచే సంక్రాంతి రద్దీ మొదలైంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని విశాఖ జిల్లా ఆర్టీసీ అధికారులు అదనపు బస్సులను అందుబాటులోకి తెచ్చారు. 765 సంక్రాంతి స్పెషల్ సర్వీసులను రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు 22వ తేదీ వరకు నడిపారు. వీటిలో జోన్-1 నుంచి హైదరాబాద్‌కే 120కి పైగా బస్సులను తిప్పారు. గత సంక్రాంతికి కేవలం 60 బస్సులనే నడపగా ఈసారి వాటిని రెట్టింపు చేశారు. తెలంగాణలో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సదుపాయం కల్పించడంతో ఎక్కువ బస్సులను అక్కడ అవసరాలకే కేటాయించారు. ఫలితంగా సంక్రాంతికి టీఎస్ఆర్టీసీ బస్సుల కొరతతో ఆంధ్రప్రదేశ్ వైపు స్పెషల్ సర్వీసులను గణనీయంగా తగ్గించింది. దీంతో ఏపీఎస్ఆర్టీసీ హైదరాబాద్-విశాఖపట్నంల మధ్య ఎక్కువ సంఖ్యలో బస్సులను ఏర్పాటు చేసింది. ఈ ప్రయత్నం బాగా ఫలించి మంచి ఆదాయాన్ని సమకూర్చింది. గత సంక్రాంతికి విశాఖ జిల్లా నుంచి 745 స్పెషల్స్‌ను నడపగా.. ఈ సంవత్సరం 20 బస్సులను అదనంగా వెరసి 765 స్పెషల్స్‌ను నడిపారు. వీటిలో సంక్రాంతికి ముందు 472, తర్వాత 293 సర్వీసులను అందుబాటులోకి తెచ్చారు. వీటిని ప్రయాణికుల డిమాండ్, రద్దీకి అనుగుణంగా విశాఖపట్నం నుంచి హైదరాబాద్, విజయవాడ, రాజమండ్రి, అమలాపురం, కాకినాడ, శ్రీకాకుళం, పార్వతీపురం, పలాస, పాలకొండ, రాజాం, విజయనగరం, బొబ్బిలి, సాలూరు తదితర ప్రాంతాలకు ఎక్కువ సర్వీసులు తిప్పారు. ఈ స్పెషల్ బస్సుల ద్వారా సంక్రాంతి దాకా రూ.79,81,655, అనంతరం రూ.74,64,119 వెరసి రూ. 1,54,45,774 రాబడి వచ్చింది. గత సంక్రాంతికి రూ.1,41,57,400 ఆదాయాన్ని ఆర్జించింది. అంటే గత సంక్రాంతికంటే సుమారు రూ.12 లక్షలకు పైగా ఆదాయం సమకూరిందన్న మాట!

పెరిగిన ఆక్యుపెన్సీ రేషియో

మరోవైపు ఈ సంక్రాంతికి ప్రయాణికుల ఆక్యుపెన్సీ రేషియో (ఓఆర్) కూడా బాగానే పెరిగింది. గతేడాది ఓఆర్ 62 శాతం ఉండగా ఇప్పుడది 67 శాతానికి చేరింది. కిలోమీటరుకు రూ.42.90 ఆదాయం సమకూరింది. కాగా సంక్రాంతి పండగకు వచ్చి తిరుగు ప్రయాణమయ్యే వారిని దృష్టిలో ఉంచుకుని ఈనెల 28వ తేదీ వరకు స్పెషల్ సర్వీసులను నడుపుతామని విశాఖ జిల్లా ఆర్టీసీ ప్రజారవాణా అధికారి ఎ.అప్పలరాజు 'సాక్షి'కి చెప్పారు.

సంక్రాంతికి స్పెషల్ బస్సుల వివరాలు ఇలా..

వివరం	నడిపిన స్పెషల్స్	ఆదాయం (రూ.లలో)	ఓఆర్ (శాతం)
2024 సంక్రాంతికి ముందు	472	79,81,655	61
2023 సంక్రాంతికి ముందు	529	84,44,795	61
2024 సంక్రాంతి తర్వాత	293	74,64,119	73
2023 సంక్రాంతి తర్వాత	216	57,12,605	66
2024 సంక్రాంతికి మొత్తం	765	1,54,45,774	67
2023 సంక్రాంతికి మొత్తం	745	1,41,57,400	62

పేదల పెన్నిధి సీఎం వైఎస్ జగన్



సభకు సంబంధించిన మ్యాప్ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

తగరపువలస: రాష్ట్రంలో పేదలకు, పెత్తందార్లకు మధ్య జరుగుతున్న యుద్ధంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పెన్నిధిగా, వారి ప్రతినిధిగా నిలిచారని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. సంగివలస జాతీయ రహదారిని ఆనుకుని అక్కరమాని అప్పలనాయుడు కుటుంబ సభ్యుల స్థలంలో ఈ నెల 27న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించనున్న సమావేశ స్థలాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ రాజకీయ ప్రత్యర్థులు రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకునేందుకు వేగంగా పావులు కదుపుతున్నారన్నారు. అయినప్పటికీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సీఎం జగన్ పనిచేస్తున్నారన్నారు. మంచి పరిపాలన అందించారనడానికి ఈ అయిదేళ్లలో రాష్ట్రంలోని 1.25 లక్షల కుటుంబాలకు రూ.2.66 లక్షల కోట్లు సంక్షేమ పథకాల రూపంలో అందించారన్నారు. ఈ నెల 27న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేస్తున్న సభ ద్వారా భీమిలికి మరోమారు సంక్రాంతి వచ్చినట్టయిందన్నారు. పార్టీ రీజినల్ యూత్ కో ఆర్డినేటర్ ముత్తంశెట్టి శివనందీష్, జెడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, వ్యవసాయశాఖ సలహా మండలి జిల్లా చైర్మన్ దాట్ల పెదబాబు, ఏఎంసీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, అక్కరమాని నారాయణ స్వామి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అక్కరమాని మంగరాజు, 2వ వార్డు ఇన్‌చార్జి శిల్లా కరుణాకరరెడ్డి, ఎంపీపీ కంటుబోతు రాంబాబు, వార్డు, మండల పార్టీల అధ్యక్షులు జగుపల్లి ప్రసాద్, కొప్పల రమేష్, పాల రమణారెడ్డి, బంక సత్యం, రాంభుక్త ప్రభాకర్ నాయుడు, పడాల రాము ఇల్లపు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

40 ఎకరాల్లో ఏర్పాట్లు ముమ్మరం

సంగివలసలో సభ జరగనున్న వేదికతోపాటు పార్కింగ్, హెలీప్యాడ్ తదితర ప్రదేశాలకు 40 ఎకరాలు ఎంపిక చేసినట్టు ఎమ్మెల్యే ముత్తంశెట్టి తెలిపారు. ఈ ప్రదేశాలను యంత్రాలతో చదును చేయించడంతోపాటు విద్యుత్ దీపాలు, రహదారులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భీమిలి సీఐ డి.రమేష్, జెడ్పీ బి.రాము, జీవీఎంసీ డీఈ వంశీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహాలక్ష్మినాయుడు తదితరులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

- అంతకు ముందు సభా స్థలాన్ని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు సందర్శించారు. ఆయనతోపాటు ఉపాధ్యక్షుడు దామా సుబ్బారావు, జోనల్ ఇన్‌చార్జి వంకాయల మారుతీ ప్రసాద్, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షుడు అప్పన్న, క్రిస్టియన్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రమేష్, రామన్నపాత్రుడు తదితరులు ఉన్నారు.

సంపూర్ణ హక్కుతో సంతోషం

- వైఎస్సార్ సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు
- గృహ లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పట్టాల అందజేత





లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె. రాజు, జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనోకు

తాటిచెట్లపాలెం: దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. పాదయాత్ర ద్వారా పేదల గుండె చప్పుడు విన్న ఆయన.. అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నగర నడిబొడ్డున.. జాతీయ రహదారి పక్కన పేదల కోసం పలు కాలనీలను నిర్మించారు. అలా ఏర్పడినవే వైఎస్సార్ నగర్, సోనియాగాంధీ నగర్, చిట్టిబాబుకాలనీ, సంతోషిమాత కాలనీ. ఈ కాలనీల్లో సకల సౌకర్యాలతో పేదల కోసం హౌసింగ్ స్కీంలో ఇళ్లు నిర్మించి ఇచ్చారు. ఆయన తదనంతరం వచ్చిన పాలకులెవరూ వీరిని పట్టించుకోలేదు. ఆనాడు తండ్రి పేదలకు గూడు కల్పిస్తే.. నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాటిపై సర్వహక్కులు కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. స్కీం ఇళ్లలో నివసించే వారి కోసం ప్రత్యేకంగా వన్ టైం సెటిల్‌మెంట్ తీసుకువచ్చారు. దీని ద్వారా లబ్ధిదారులకు ఏ మాత్రం భారం లేకుండా.. నామమాత్రపు రుసుంతో వారు ఉంటున్న ఇళ్లను వారి పేరు మీదే రిజిస్ట్రేషన్ చేయించారు. ఇందులో భాగంగా మంగళవారం తాటిచెట్లపాలెం దరి సోనియాగాంధీనగర్‌లో లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పట్టాలు అందజేశారు.

ఇంటికొచ్చి.. పట్టాలు అందజేసి..

జీవీఎంసీ 45వ వార్డు పరిధిలోని సోనియాగాంధీనగర్‌లో నివసిస్తున్న పలువురు హౌసింగ్ లబ్ధిదారులు ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు వన్ టైం సెటిల్‌మెంట్ కోసం డబ్బులు కట్టారు. ఇలా కట్టిన వారందరికీ గృహాలపై సర్వహక్కులు కల్పిస్తూ మంగళవారం పట్టాలు అందజేశారు. వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనోకు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ ఉత్తర సమన్వయకర్త, నెడ్‌క్యాప్ చైర్మన్ కేకే రాజు చేతులమీదుగా వీటిని వారి ఇంటి వద్దే అందించారు. ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వాంబే స్కీం కింద ఇళ్లు మంజూరైనప్పటికీ, తర్వాత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పట్టాలు పొందలేకపోయారన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ విద్య, ఉపాధి, ఆరోగ్యం చేరువ చేసే దిశగా అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి పేదల ఇంటి కలను నిజం చేయాలని కంకణం కట్టుకున్నారన్నారు. ఈ నేపథ్యంలో గూడు లేని వారికి ఇళ్లు మంజూరు చేయడంతోపాటు హౌసింగ్ లబ్ధిదారులకు శాశ్వత హక్కు కల్పించే విధంగా చర్యలు చేపట్టారన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే పలు ప్రాంతాల్లో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేశామన్నారు. కాగా.. సోనియాగాంధీనగర్‌లో 148 ఇళ్లు ఉండగా వీరిలో 21 మంది ఓటీఎస్‌కు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో సుమారు 19 మందికి మంగళవారం పట్టాలు అందజేశారు. దీంతో స్థానికులు చాలా మంది ఓటీఎస్‌లో చేరేందుకు ముందుకు వచ్చారు. వీరికి కూడా సాధ్యమైనంత త్వరగా పట్టాలు అందేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ఏఈకి కేకే రాజు ఆదేశించారు. తహసీల్దార్ ఆనంద్‌కుమార్, ఆర్ఐ ఇబ్రహీం, హౌసింగ్ ఏఈ (నార్త్) ప్రభ, పార్టీ వార్డు అధ్యక్షుడు పైడి రమణ, నాయకులు హరి పట్నాయక్, బాబూరావు, రాజుయాదవ్, సన్నీ, నాయుడు, గణపతి, కోడూరి సత్యనారాయణ, నర్సింగ్, రాంబాబు, వెంకట్రావు, అప్పారావు పాల్గొన్నారు.

చాలా ఆనందంగా ఉంది



దాదాపు 40 ఏళ్లుగా ఇదే స్థలంలో నివసిస్తున్నాం. మొదట్లో పాకల్లో, తర్వాత రేకుల షెడ్డుల్లో నివసించేవాళ్లం. 20 ఏళ్ల కిందట వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో మాకు ఇళ్లు ఇచ్చారు. ఇళ్లలో ఉన్నప్పటికీ ఏ విధమైన హక్కులు మాకు లేవు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత వన్ టైం సెటిల్‌మెంట్ విధానంలో తామంతా డబ్బులు కట్టాం. ఈ రోజు మా ఇంటిపై సర్వహక్కులు కల్పిస్తూ పట్టాలు ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది.

– తూరంగి సన్యాసమ్మ, హౌసింగ్ లబ్ధిదారు, సోనియాగాంధీ నగర్

సీఎంకు రుణపడి ఉంటాం



1998 నుంచి ఇక్కడే నివసిస్తున్నా. ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి చొరవతో మా ఇంటిపై మాకు సర్వహక్కులు కల్పిస్తూ పట్టాలు అందజేశారు. ఏ నాయకుడు చేయని విధంగా జగన్ పరిపాలన చేస్తున్నారు. నాయకులే మా ఇంటికి వచ్చి పట్టాలు అందజేయడం సంతోషంగా ఉంది. సీఎంకు రుణపడి ఉంటాం.

– పెంటకోట చిన్నమ్మ, లబ్ధిదారు, సోనియాగాంధీనగర్

మహిళలకు ఆర్థిక ఆసరా




చెక్కు అందజేస్తున్న డీఆర్వో మోహన్‌కుమార్, ఎమ్మెల్సీ కల్యాణి, నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు

- నాలుగో విడత వైఎస్సార్ ఆసరా నిధుల విడుదల
- జిల్లాలో 2.59 లక్షల మందికి రూ.177.52 కోట్ల లబ్ధి

మహారాణిపేట: వైఎస్సార్ ఆసరా పథకం నాలుగో విడతలో భాగంగా జిల్లాకు చెందిన 2,59,231 మంది డ్వాక్రా మహిళలకు రూ.177.52 కోట్ల మేర ఆర్థిక లబ్ధి చేకూరింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం అనంతపురం జిల్లా ఉరవకొండ వేదికగా జరిగిన కార్యక్రమంలో ఈ నిధులను జమ చేశారు. జిల్లాస్థాయి కార్యక్రమం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జరిగింది. ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం జిల్లాలో లబ్ధిదారులకు మంజూరైన రూ.177.52 కోట్ల మొత్తాన్ని చెక్కు రూపంలో ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు, డీఆర్వో మోహన్‌కుమార్, డీఆర్డీఏ పీడీ శోభారాణి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వరుదు కల్యాణి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్రంలో ఏ పథకమైనా మహిళలు కేంద్రంగా అమలు చేయడం హర్షణీయమన్నారు. అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, ఆసరా, చేయూతతో పాటు గృహాలను కూడా మహిళల పేరునే మంజూరు చేస్తున్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి మహిళా పక్షపాతి అని అన్నారు. నగరాల కార్పొరేషన్ చైర్‌పర్సన్ పిల్లా సుజాత, కార్పొరేటర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.


సీఎం జగన్‌కు ధన్యవాదాలు



వైఎస్సార్ ఆసరా పథకంతో పొదుపు సంఘాల మహిళలకు ఆసరా దక్కింది. ఈ నిధులతో గ్రూపులో సభ్యులందరం ఉపయోగపడే పనులు చేసుకుంటూ.. కుటుంబ పోషణలో చేదోడువాదోడుగా ఉన్నాం. మహిళల ఆర్థిక అభివృద్ధికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు

– మీసాల లక్ష్మి, ఆనందపురం

ఆర్థికాభివృద్ధికి దోహదం



మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వైఎస్సార్ ఆసరా పథకం దోహదపడింది. మా గ్రూపు సభ్యులకు ఇప్పటివరకు సుమారు రూ.4 లక్షల వరకు లబ్ధి చేకూరింది. గ్రూపు సభ్యులు వస్త్ర వ్యాపారం, పూల వ్యాపారం, కాయగూరల వ్యాపారం చేస్తున్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుని రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం.

– గంధవరపు పార్వతి, భీమిలి

భారత భాగ్య విధాత డాక్టర్ అంబేడ్కర్

జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్


చిత్ర ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు


రామాటాకీస్ వద్ద మానవహారంలో పాల్గొన్న జిల్లా అధికారులు, నగర ప్రజలు

సీతంపేట: జాతికి స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ అని.. ఆ మహనీయుడి ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్ పిలుపునిచ్చారు. విజయవాడలో 206 అడుగుల డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణ పురస్కరించుకుని.. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రామాటాకీస్ కూడలి వద్ద సామాజిక సమతా సంకల్పం పేరిట మానవహారం జరిగింది. మానవహారంలో డీఆర్వో పాల్గొని.. రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అంబేడ్కర్ భవన్ వరకు కొనసాగిన సమైక్యత ర్యాలీలో పాల్గొన్న ఆయన.. అంబేడ్కర్ దంపతుల విగ్రహాలకు వివిధ సామాజిక వర్గాల నాయకులు, జిల్లా అధికారులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భవన్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి.. సామాజిక సమతా సంకల్పం చైతన్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం అంబేడ్కర్ చేసిన కృషి, పోరాటం ఎనలేనిదన్నారు. ఆయన స్ఫూర్తిని వాడవాడలా తీసుకువెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ మాట్లాడుతూ అంబేడ్కర్ భావజాలాన్ని ప్రజలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. కార్యక్రమం అనంతరం వెంకటరావు సమర్పించిన ఇంటింటా రాజ్యాంగం, అండమాన్‌కు చెందిన బతుకుల అప్పారావు సమర్పించిన అంబేడ్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను అధికారులు పంపిణీ చేశారు. ద్రవిడ యూనివర్సిటీ విశ్రాంత చాన్సలర్ ఆచార్య కె.ఎస్.చలం.. అంబేడ్కర్ రచించిన సామాజిక న్యాయం గురించి వివరించారు. ఏయూ ఆంత్రోపాలజీ హెచ్‌వోడీ ఆచార్య సత్యపాల్ అంబేడ్కర్ విద్యా విశేషాలపై ప్రసంగించారు. ఏయూ పొలిటికల్ సైన్స్ ప్రొఫెసర్ డాక్టర్ వీర్రాజు రాజ్యాంగం గురించి వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్ జీవిత విశేషాల ఛాయాచిత్ర ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. రాష్ట్ర రెల్లి కార్పొరేషన్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్లు వి.మధుసూధనరావు, భాస్కరరావు, జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ శ్రీనివాసరావు, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు కె.రామారావు, డీఎల్డీవో ఆర్.పూర్ణిమాదేవి, డీఈవో చంద్రకళ, ఏఎంఎస్ మెంబర్లు బొడ్డ కల్యాణరావు, పూడి మల్లేశ్వరరావు, బూసి వెంకటరావు, కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ, నాయకులు వెంకటేశ్వరరావు, రాజబాబు, అధికారులు పాల్గొన్నారు.


ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

సాంకేతిక పరిజ్ఞానంతో నేరాలకు అడ్డుకట్ట

డీసీపీ శ్రీనివాసరావు


సదస్సును ప్రారంభిస్తున్న డీసీపీ శ్రీనివాసరావు


హాజరైన పోలీసు అధికారులు

ఏయూక్యాంపస్: ప్రతీ పౌరుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని.. తద్వారా సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయగలమని డీసీపీ కె.శ్రీనివాసరావు అన్నారు. ఏయూలోని వైఎస్‌మూర్తి ఆడిటోరియంలో రాష్ట్ర సీఐడీ విభాగం ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, వాటిని అరికట్టే విధానాలపై రెండు రోజుల అవగాహన సదస్సు మంగళవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ చిన్న చిన్న చదువులు చదివిన వారు ఆన్‌లైన్ మోసాలు చేస్తుంటే.. వాటిని ఎదుర్కోవడంలో ఉన్నత విద్యావంతులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన మోసాల్లో ఎక్కువ శాతం ఇటువంటి కేసులే గుర్తించామన్నారు. సాంకేతిక పరికరాలను ఉపయోగించే క్రమంలో మెళకువలు తెలుసుకోవాలన్నారు. నేరాలను అరికట్టడంలో పోలీసులు ఎంత అప్రమత్తంగా ఉంటారో.. సామాన్య పౌరులు కూడా అంతే జాగరూకతతో వ్యవహరించాలన్నారు. ఇంటర్నెట్, మొబైల్ వినియోగంలో తగిన జాగ్రత్తలు వహించాలని, ఓటీపీ, మోసపూరిత లింకులు, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆన్‌లైన్‌లో ఆర్థిక వ్యవహారాలు నిర్వహించేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని, తరచూ పాస్‌వర్డ్‌లను మార్చుకోవాలన్నారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని ఉంచకపోవడం శ్రేయస్కరమన్నారు. క్రికెట్ బెట్టింగుల జోలికి వెళ్లవద్దని హితవు పలికారు. ఎల్‌హెచ్‌ఎంఎస్(లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్)పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మోసాలు జరిగిన సందర్భంలో సైబర్ క్రైం విభాగంలో రిపోర్టు చేయాలన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.వి.శేషమ్మ మాట్లాడుతూ సైబర్ మోసాల వల్ల అశాంతి నెలకొందని, సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. సెంచూరియన్ యూనివర్సిటీ చాన్సలర్ ఆచార్య జి.ఎస్.ఎన్ రాజు మాట్లాడుతూ సాంకేతికత దుర్వినియోగం కాకుండా చూడడం అవసరమన్నారు. లోతైన అవగాహన పెంచుకోవడానికి, నేరాలను అరికట్టడానికి ఇటువంటి సదస్సులు దోహదపడతాయన్నారు. సీఐడీ విభాగం అదనపు ఎస్పీ రవివర్మ మాట్లాడుతూ డీజీపీ, సీఐడీ ఏడీజీ ఆదేశాల మేరకు సీఐడీ విశాఖ రీజనల్ కార్యాలయం పరిధిలోని పోలీస్, బ్యాంక్ అధికారులు, సిబ్బందికి రెండు రోజుల పాటు శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సులో భాగంగా సైబర్ నేరాలపై రూపొందించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. సదస్సు తొలి రోజున పోలీసు అధికారులు, మహిళా పోలీసులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. బుధవారం బ్యాంకర్లు, ఎన్జీవో ప్రతినిధులు, మొబైల్ నెట్‌వర్క్ ఏజెంట్‌లు, కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
డోర్ నెం. 43-40-41, ఫస్ట్ ఫ్లోర్, మెయిన్‌రోడ్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ప్రక్కన, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 530016

స్థిర ఆస్తులు అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
(అనుబంధం - IV-A) (నియమావళి యొక్క రూలు 8 (6) చూడండి)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు -2002తో పాటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్ నియమావళి -2002 యొక్క 8 (6) రూలు పరిధిలో స్థిరాస్తులు అమ్మకం కొరకు బహిరంగ వేలం ప్రకటన.

ఈ దిగువ వివరించిన సెక్యూర్డ్ క్రెడిటర్‌నకు తనఖా పెట్టిన / స్వాధీనపరచిన స్థిరఆస్తులు, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపునామం శ్రీరామ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి వారిచే నిర్మాణాత్మకంగా / భౌతికంగా (ఏదివర్తిస్తే అది) తేది. 29.08.2022న స్వాధీన పరచుకోబడిన స్థిర ఆస్తులు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్) సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి చెల్లించవలసిన బకాయి మొత్తములు రూ.3,57,97,668/- (మూడుకోట్ల యాభైఏడు లక్షల తొంభైఏడు వేల అరువందల అరవైఎనిమిది రూపాయలు మాత్రమే) [illegible]

... 26.02.2024న విక్రయించబడునని [illegible] రిజర్వు ధర రూ.44,36,000/- [illegible] 08-07-2023 [illegible]

అయిటం నెం. 1: GVMC మరియు మధురవాడ SRO పరిధిలోని [illegible] సర్వే నెం.209లో [illegible] నెం.306 [illegible] 33 చ.గజాలు [illegible] ఫ్లాట్ నెం.306 సరిహద్దులు: [illegible] విలువ: రూ.24,36,000/- [illegible]

అయిటం నెం.2: విశాఖపట్నం జిల్లా, [illegible] తిమ్మాపురం పంచాయతీ [illegible] ఫ్లాట్ నెం.6: విస్తీర్ణం 200 [illegible] నివేశన స్థలం సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 5, దక్షిణం: ప్లాట్ నెం. 7, పడమర: పుంత రోడ్డు, ఉత్తరం: లే అవుట్ రోడ్డు. ఫ్లాట్ నెం. 7: విస్తీర్ణం 200 చ.గజాలు లేదా 167.00 చ.మీటర్లు ఖాళీ నివేశన స్థలం సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 8, దక్షిణం: లే అవుట్ రోడ్డు, పడమర: పుంత రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 6. విలువ: రూ.20,00,000/-
అమ్మకం నియమ నిబంధనలు కొరకు దయచేసి సంప్రదించండి: అధీకృత అధికారి

తేది: 24-01-2024 స్థలం: విశాఖపట్నం	వేలం నిర్వహించు ప్రదేశం: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డో.నెం. 1-113-20, 2వ ఫ్లోర్, ఫ్లాట్ నెం. 164, ఆదిస్ ప్లాజ్, సెక్టార్-8, ఎం.వి.పి. కాలనీ, ఉషోదయ జంక్షన్, విశాఖపట్నం - 530017. సెల్: 9849981254

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నేడు

డాబాగార్డెన్స్: పీసీసీ అధ్యక్షురాలు షర్మిల బుధవారం ఆ పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలతో సమావేశం కానున్నారు. దసపల్లా హోటల్‌లో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గొంపా గోవిందరాజు అధ్యక్షతన ఉదయం 10 గంటల నుంచి సమావేశం జరగనుంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల సన్నద్ధతపై ఆమె మాట్లాడతారని గోవిందరాజు తెలిపారు.

ఇగ్నోలో నాలుగేళ్ల డిగ్రీ కోర్సు

ఎంవీపీకాలనీ: ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) ఆధ్వర్యంలో నాలుగేళ్ల డిగ్రీ కోర్సును అందుబాటులోకి తెచ్చినట్లు ఆ సంస్థ విశాఖ ప్రాంతీయ సంచాలకుడు డాక్టర్ గోనిపాటి ధర్మారావు ఒక ప్రకటనలో తెలిపారు. మల్టీ డిసిప్లినరీ కోర్సుగా ఇగ్నో ఈ నాలుగేళ్ల డిగ్రీ కోర్సును అందిస్తుందన్నారు. నాలుగేళ్ల ఈ డిగ్రీ కోర్సులో 8 సెమిస్టర్లు, 180 క్రెడిట్లు ఉంటాయన్నారు. మల్టీ డిసిప్లినరీ విధానంలో అందిస్తున్న ఈ కోర్సులో బీఏ, బీఎస్సీ, బీకాం కోర్సుల్లో అన్ని స్పెషలైజేషన్ సబ్జెక్టుల్లో అందుబాటులో ఉన్నాయన్నారు.

A.P.COOPERATIVE OILSEEDS GROWERS' FEDERATION LTD.
D.No.59-17, 2 to 4, 4th Floor, "C" Block, Near CGC Complex, Road No 2, Industrial Estate, Autonagar, Vijayawada -520007. Phone & Fax No: 0866-2974545, email : apolfedpnp@gmail.com
E-PROCUREMENT TENDER NOTICE
Tender notice no PSP/security services/2/30/2024 Date: 22-01-2024
AP Co-Operative Oil Seeds Grower's Federation Ltd., Vijayawada invites tenders on e-procurement platform from experienced security agencies/contractors registered with department of labour, PF, ESI, GST and relevant authorities for providing security services at (1) Oil Palm Plant, Pedavegi, Eluru district (2) Oil Packing Station, Kakinada (3) Oil Packing Station, Sarvepalli, SPSR Nellore district, Andhra Pradesh. See further details in **www.apeprocurement.gov.in.** The Last date for submission of Bids is **07-02-2024 at 11.00 AM.**
Sd/- VC & MANAGING DIRECTOR

AUCTION NOTIFICATION
The Visakha Chinthapalli Tribal Coffee Producers MACS Ltd
Inviting the Buyers for Open Auction for Arabica Coffee Parchment and Arabica Coffee Float Cherry
Date of Auction : 05-02-2024 at 3:00 pm **Venue : District Collector's Office, Paderu.**
The Visakha Chinthapalli Tribal Coffee Producers MACS Ltd herewith inviting the buyers for open auction for Arabica Coffee Parchment and Arabica Coffee Float Cherry to the following quantities: **Arabica Coffee Parchment MT.149.109 Arabica Coffee Float Cherry MT.33.033**
Terms of Auction and Stock Delivery:
1. Open Auction for Coffee Parchment 149.109 MTs and Float Cherry 33.033 MTs.
2. 100% Advance Payment before loading of the Vehicle.
3. Labour and Transport cost will be borne by the Buyer only.
4. Society is not responsible for transit loss/any other loss/moisture issues.
5. Buyer lift the stock from Ex Godown Chinthapalli as per the Society Norms.
6. Taxes applicable as per the GST Act.
7. **EMD Rs.50,00,000/-** should deposit after the successful bid, the same will be adjusted against the sale proceeds.
8. Buyers check the stock at MACS, Chinthapalli before participation of auction and lift the stock irrespective of any other conditions Quality and other Parameters.
9. Entry Fees for participant is **Rs.5,000/-** per head, which is non refundable.
10. Buyer has to be lift the stock within 10-15 days after successful bidder.
11. EMD will not refundable if the successful bidder fails to lift the stock.
PROJECT OFFICER, I.T.D.A. PADERU

8 మంది విద్యార్థినులకు అస్వస్థత


వాడచీపురుపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల

పరవాడ: వాడచీపురుపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8 మంది విద్యార్థినులు మంగళవారం ఉదయం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిని వైద్య పరీక్షల నిమిత్తం వాడచీపురుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మెరుగైన వైద్య సేవల అనంతరం డిశ్చార్జ్ చేశారు. ప్రస్తుతం విద్యార్థినులు కోలుకుంటున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కనకేశ్వరరావు చెప్పారు. వివరాలిలా ఉన్నాయి. మంగళవారం ఉదయం 10 గంటలకు పాఠశాలకు హాజరైన పదో తరగతి విద్యార్థిని ఆకస్మాత్తుగా ఆయాసం వచ్చి కళ్లు తిరిగి పడిపోయింది. విద్యార్థిని పరిస్థితి చూసిన మరో ఏడుగురు విద్యార్థినులు ఆందోళనతో కింద పడిపోయారు. వెంటనే పాఠశాల యాజమాన్యం అస్వస్థతకు గురైన విద్యార్థినులను వైద్య పరీక్షల నిమిత్తం స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. అక్కడ వైద్య పరీక్షల అనంతరం విద్యార్థినులు ఆందోళనతో కళ్లు తిరిగి పడిపోయారు తప్పా ఎటువంటి అనారోగ్యం లేదని పీహెచ్‌సీ వైద్యాధికారి క్రాంతి కుమార్ నిర్ధారించడంతో పాఠశాల యాజమాన్యం ఊపిరిపీల్చుకుంది. సాయంత్రం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేసి ఇళ్లకు పంపించారు. ఇదిలావుండగా ఈ ఘటన ఉదయం 11 గంటల సమయంలో జరిగిందని, విద్యార్థినులు పాఠశాలలో తయారైన ఆహార పదార్థాలను తీసుకోలేదని, ఎందుకు ఇలా జరిగిందో తెలియడం లేదని పాఠశాల హెచ్‌ఎం కనకేశ్వరరావు వాపోయారు. వైద్యులు కూడా విద్యార్థినులకు ఎటువంటి అనారోగ్యం లేదని నిర్ధారించినట్లు చెప్పారు. ఇటువంటి ఘటనే 15 రోజుల క్రితం ట్యూషన్ సెంటర్‌లో కూడా చోటుచేసుకుందని హెచ్‌ఎం తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ మీడియాకే పరిమితం

ఎంపీ జీవీఎల్ నరసింహారావు

బీచ్ రోడ్డు: కాంగ్రెస్ పార్టీ మీడియాలో తప్ప ప్రజల్లో లేదని ఎంపీ జీవీఎల్ నరసింహారావు అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలపై స్పందించి వారిని హైలెట్ చేయాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్, రాహుల్ గాంధీ ఉత్తుత్తి వాగ్దానాలకు గత ఎన్నికల్లో ఉత్తుత్తి ఓట్లు పడ్డాయని ఎద్దేవా చేశారు. ఏ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ మాటలు వినే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు ఎప్పుడో నూకలు చెల్లిపోయాయన్నారు.

బస్సుల్లో తరలిస్తున్న గంజాయి స్వాధీనం

పెందుర్తి: ఏజెన్సీ ప్రాంతం నుంచి నగరం వైపు ఆర్టీసీ బస్సుల్లో మంగళవారం తరలిస్తున్న గంజాయి రవాణాకు పెందుర్తి పోలీసులు చెక్ పెట్టారు. వేర్వేరు బస్సుల్లో గంజాయి తరలిస్తున్న మొత్తం ఆరుగురిని అరెస్ట్ చేసి.. వారి నుంచి 31 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వివరాలివీ.. అరకు ప్రాంతం నుంచి ఆర్టీసీ బస్సుల్లో గంజాయి తరలిస్తున్నట్లు పెందుర్తి పోలీసులకు సమాచారం అందింది. దీనిపై పెందుర్తి మండలం సరిపల్లి వద్ద సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసుల నిఘా ఉంచారు. ఒక ఆర్టీసీ బస్‌లో 8 కిలోల గంజాయిని తరలిస్తున్న నిందితులు అరుముగం నారాయణ్, ఆర్య సోమయాజుల సాయి, మణి నంద కుమార్‌లను, మరో బస్‌లో 23 కిలోల గంజాయిని తరలిస్తున్న చుంచు రాజు, షాహలా, సునీష్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వెల్లడించారు.

విశాఖ బులియన్

24 క్యారెట్స్(10గ్రా.)	రూ.63,050
22 క్యారెట్స్(10గ్రా.)	రూ.57,800
వెండి(కిలో):	రూ.76,500

చికెన్ ధరలు

చికెన్ (కిలో) (వెన్‌కాబ్)

ఫారం	: రూ.95
బ్రాయిలర్ (లైవ్)	: రూ.115
స్కిన్	: రూ.200
స్కిన్‌లెస్	: రూ.210

కోడిగుడ్ల ధరలు

రూ.లలో (వందకు)

విశాఖ	565.00
విజయనగరం	569.00
శ్రీకాకుళం	569.00

बैंक ऑफ़ इंडिया Bank of India BOI
గాజువాక బ్రాంచ్, డోర్ నెం.10-9-1, చింతల భవన్, హై స్కూల్ రోడ్డు, కొత్త గాజువాక, విశాఖపట్నం, ఆం.ప్ర-530026, ఫోన్ : 0891-2512774, 2758221

సెక్యూరిటైజేషన్ చట్టం నెం. 54/2002 ప్రకారం ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8 (6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన బ్యాంక్ ఆఫ్ ఇండియా, గాజువాక బ్రాంచ్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తము + వడ్డీ మరియు ఖర్చులు కలిపి మొత్తము రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే లాంఛనాత్మక/నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకున్న బ్యాంకుకు తనఖాపెట్టిన / ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికపై విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు వేలం అమ్మకం ఆన్‌లైన్ ద్వారా బ్యాంక్ యొక్క సర్వీస్ ప్రొవైడర్స్ : M/s MSTC, ఇ-వేలం పోర్టల్ : https://www.mstcecommerce.com / auctionhome/ibapi/index.jsp లేదా https://ibapi.in వెబ్‌సైట్ల ద్వారా క్రింది పేర్కొన్న తేది, సమయంలో జరుగునని ఇందుమూలంగా ప్రకటన. ఆసక్తి గల బిడ్డర్లు ఇ-మెయిల్ చిరునామా, పాన్‌కార్డు, ఇ-వ్యాలెట్ కలిగియుండవలెను. ఆన్‌లైన్ శిక్షణ, ఇ-వ్యాలెట్ ద్వారా ఇ.ఎమ్.డి సొమ్ము డిపాజిట్ చేసేందుకు మరియు ఇ-వేలంలో పాల్గొనేందుకు సర్వీస్ ప్రొవైడర్స్ : M/s. MSTC, డి.ఎమ్. శ్రీ సౌరభ్ కుమార్, ల్యాండ్ లైన్ నెం.033-40645207, ఫోన్ : 09811146516 వారిని సంప్రదించవలెను. ఇ.ఎం.డి సొమ్మును చెల్లించి, బిడ్స్ కాపీలు, పాన్‌కార్డ్ కాపీ, యు.టి.ఆర్ నెం. తెలియజేస్తూ దిగువ అధీకృత అధికారికి తేది.23.02.2024 సా॥ 5.00 గం॥లలోపు అందేటట్లు పంపవలెను.

ఇ-వేలం తేది & సమయం : 26-02-2024, ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు
(ప్రతి 10 ని॥ల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ఆన్‌లైన్ బిడ్స్‌ను సమర్పించుటకు ఆఖరి తేది.23-02-2024 సా॥ 5.00 గం. లోపు

దరఖాస్తుదారు : శ్రీ దాడి చైతన్య, తండ్రి. దాడి కాశీ విశ్వేశ్వర రావు, డి.నెం.58-16-7/2, గురజాడ నగర్, ఎన్.ఎ.డి కొత్త రోడ్డు, విశాఖపట్నం-530009. మరియు : శ్రీ దాడి చైతన్య, తండ్రి. దాడి కాశీ విశ్వేశ్వర రావు, ఫ్లాట్ నెం.టి-1, మూడవ అంతస్తు, డి.నెం.58-27-7, వినయ్ రెసిడెన్సీ, రామాలయం దగ్గర, రెడ్డి వీధి, బుచ్చిరాజుపాలెం, గోపాలపట్నం, విశాఖపట్నం-530009.
సహ-దరఖాస్తుదారు : శ్రీమతి పాలమరశెట్టి అనూష, భర్త. శ్రీ దాడి చైతన్య, డి.నెం.58-16-7/2, గురజాడ నగర్, ఎన్.ఎ.డి కొత్త రోడ్డు, విశాఖపట్నం-530009. మరియు : శ్రీమతి పాలమరశెట్టి అనూష, భర్త. శ్రీ దాడి చైతన్య, ఫ్లాట్ నెం.టి-1, మూడవ అంతస్తు, డి.నెం.58-27-7, వినయ్ రెసిడెన్సీ, రామాలయం దగ్గర, రెడ్డి వీధి, బుచ్చిరాజుపాలెం, గోపాలపట్నం, విశాఖపట్నం-530009.
బకాయి మొత్తం : రూ.37,89,425.57 పై (అక్షరాల ముప్పై ఏడు లక్షల ఎనభై తొమ్మిది వేల నాలుగు వందల ఇరవై ఐదు రూపాయల యాభై ఏడు పైసలు మాత్రమే) + 29.08.2023 నుండి నెలవారీ వడ్డీతో పాటు వర్తించే వడ్డీ మరియు కాస్ట్లు, ఛార్జీలతో సహా.
డిమాండ్ నోటీసు తేది : 29.08.2023 స్వాధీనత నోటీసు తేది : 01.11.2023

స్థిరాస్తి వివరములు
[illegible]
3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.టి-1 యొక్క హద్దులు : తూర్పు : ఫ్లాట్ నెం.టి-2, పడమర : ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, ఉత్తరం : కామన్ కారిడార్, మెట్లు & లిఫ్ట్, దక్షిణం : ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్.

రిజర్వు ధర : రూ.37,40,000/-	ధరావత్తు : రూ.3,74,000/-	బిడ్ పెంపుదల : 10,000/-

ఆసక్తి గల బిడ్డర్లు స్థిరాస్తి తనిఖీ కొరకు మరియు ఇతర వివరముల కొరకు, వేలం యొక్క నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp లేదా https://ibapi.in ను సందర్శించండి. బ్యాంక్ ఆఫ్ ఇండియా, గాజువాక బ్రాంచ్, అధీకృత అధికారి కమ్ బ్రాంచ్ మేనేజర్ : శ్రీ సుధీర్ కుమార్ రాజ్, ఫోన్ : 62819 18809 ను సంప్రదించగలరు.
తేది : 23.01.2024, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

FLAT FOR SALE
■ 1200 sft 2BHK FLAT, 3rd Floor for sale at Subbalaxminagar, Near Sreekanya Theatre, Railway New Colony, VSP. Cont: 91820 53288, 88856 97283. [V-797050]

PLOT FOR SALE
■ Plot for Sale at Suvarna Bhoomi VUDA Layout in Phase-II. 600 Sq.yds, on 80 ft rd with world class amenities, 24x7 Security. Cont : 91824 66007, 60052 84446 [V-776791]

Services

BUSINESS OFFER
■ చెరకు రసం మెషిన్ల వ్యాపారం కొరకు 1,50,000/- పెట్టుబడి కావలెను. పెట్టుబడిపై వడ్డీగాని లేక లాభంలో 50-50గా గాని ఇవ్వబడును. ఫోన్ : 95819 83210 [V- 2359]
■ ద్వారకాఎంటర్‌ప్రైజెస్‌పేపర్‌ప్లేట్స్ & LEDమిషన్స్‌పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. 9310515624, 8800496710 [G-1427]

GOLD LOANS
■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11574]

TRAVELS
■ రామేశ్వరం - 20Y + 8 రో Dt 25-02-24, Rs.9,300/-, కాశీ, అయోధ్య - 19Y + 10రో. తే 16-03-24 - Rs. 13,000/- + ఫుడ్ / టీపీన్. శ్రీ శివ రామ టూర్స్ & ట్రావెల్స్ ఫోన్ : 85005 53912 / 21, 089144 32952 [V- 6378]

Wanted
■ విజయవాడలో ఇంటివద్దనే వుండి పేషెంట్లను /పెద్దవారిని చూసుకొనుటకు అనుభవం వున్న M/F కేర్ టేకర్స్ / నర్సులు కావలెను. రూమ్+భోజనం + మంచి జీతం ✆ 91608 35559, 78158 35561 [B-623]
■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్. మీ పేరు, అడ్రస్ కాల్/వాట్సప్ చేయగలరు. 91777 36926. [M-1233751]
■ మీరు ఉన్న చోటు నుండి డిజిటల్‌గా వర్క్ చేస్తూ ప్రముఖ గ్లోబల్ కంపెనీలో అధిక ఆదాయం సంపాదించవచ్చు. (పార్ట్ / ఫుల్ టైం) 100% ఎటువంటి ఫీజులు ఉండవు. సంప్ర : 97015 05819 [V-797159]
■ Marketing Manager Requires Knowledge on City (Vizag) Good Communication Skills with Any Degree, Send on your Resume by Message in Whatsapp : 93909 22253, Call On : 81217 33720 [V- 11830]
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా యాడ్స్ పంపిస్తూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 7702518530, 8019341329. [M-1233755]
■ వైజాగ్ గాజువాక, డైమండ్ పార్క్, రైల్వే న్యూ కాలనీ ఏరియాలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం॥ డ్యూటీ, జీతం: 13,000 + PF & ESI. వయస్సు: 50 లోపు, స్పాట్ జాయినింగ్ ✆ 97034 65118 [B-626]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

CHANGE OF NAME
I, GOVINDA RAO GARA S/o GARA JAGANNADHAM, Residing at H.No. 1-50, Main veedhi, Burja, TDR Rajupeta, turupurabhadrarajupeta, Srikakulam, Ap - 532445, have changed my Son Name from YOGESWARA RAO (Old name) to GARA YOGESWARA RAO (New name) shall henceforth being called as GARA YOGESWARA RAO (New Name) for all purposes

NAME CORRECTION
I, MUHAMMAD ABRAR ALAM, S/o Muhammad Isttyaque (New Name), resident at D.No. 57-28-1/1/38, TF-403, Sheshadri Block, Happy Home Apartment, Near Old ITI Jn., Kancharapalem, Industrial Estate, Visakhapatnam, AP-530007. I have changed my name/surname from MOHAMMED ABRAR ALAM (Old Name) to MUHAMMAD ABRAR ALAM for all purposes.

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9160900024 / 9640400073 [HA-1109]
■ మెషిన్ ఆపరేటర్స్ కావలెను: ప్రముఖ చాక్లెట్ కంపెనీ వి.సి. న్యూట్రీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, మల్లవల్లి, హనుమాన్ జంక్షన్‌లో పని చేయుటకు అనుభవం కలిగిన ఫిల్లింగ్ మరియు సీలింగ్ మెషిన్ ఆపరేటర్స్ (స్పిన్నింగ్ మెషిన్ ఆపరేటర్స్ కూడా దరఖాస్తు చేసుకోవచ్చు) కావలెను. ఆకర్షణీయమైన జీతం, వసతి కూడా ఇవ్వబడును. అర్హత: ఐ.టి.ఐ., పాలిటెక్నిక్. మీ బయోడేటా పంపవలసిన చిరునామా:hr@vcnutrifoods.com 70757 04976, 94404 32892 [B-631]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.
మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి

మురళీనగర్, మాధవధార	: 90101 33346
NAD, కంచరపాలెం	: 90108 10033
గోపాలపట్నం, పెందుర్తి	: 70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్	: 90100 55116
డాబాగార్డెన్స్, జగదాంబ, MVP కోలనీ, మద్దిలపాలెం	90101 96663
గాజువాక	: 97059 33394

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
కార్యాలయ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, పిరుగంటివారి వీధి, ఇన్నీసుపేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

డిమాండ్ నోటీస్
సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు
[illegible] NCLT Bench-II, చెన్నై, తే.ది. 09.11.2022 [illegible] 30.11.2022 [illegible] శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 [illegible] బ్రాంచ్ : రాజమండ్రి - 2
[illegible] SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) [illegible]

[illegible]

ఋణగ్రహీత(లు) / సహ-ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) పేర్లు	NPA తేది / ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి మొత్తం
ఋణ ఖాతా నెం.RAJA4TF1205250001 1) మెసర్స్ లక్ష్మీ నరసింహ ఆగ్రోటెక్, [illegible] 2) లోకిరెడ్డి పరమేష్, [illegible] 3) [illegible] 4) లోకిరెడ్డి వెంకట రమణమ్మ, [illegible] 5) [illegible] 6) [illegible]	13-10-2012 రూ. 20,00,000/-	10-01-2024 తే.ది.10.01.2024 నాటికి రూ.1,55,88,221/- [illegible]

స్థిరాస్తి షెడ్యూల్ : RAJA4TF1205250001
[illegible]

ప్రదేశం: రాజమహేంద్రవరం సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్